# Sri Bhramarambika Ashtakam (Telugu)

# శ్రీ భ్రమరాంబిక అష్టకం (తెలుగు)

రవిసుధాకర వహ్నిలోచన రత్నకుండల భూషిణీ

ప్రవిమలంబుగ మంమునేలిన భక్తజన చింతామణీ

అవని జనులకు కొంగుబంగారైన దైవశిఖామణీ

శివుని పట్టపురాణి గుణమణి శ్రీగిరి భ్రమరాంబికా

|| 1

కలియుగంబున మానవులకును కల్పతరుపై

యుండవా

వెలయగును శ్రీ శిఖరమందున విభవమై

విలసిల్లవా



TeluguRush.com

ఆలసింపక భక్తవరులకు అష్టసంపద లీయవా

జిలుగు కుంకుమ కాంతిరేఖల శ్రీగిరి భ్రమరాంబికా || 2

అంగ వంగ కలింగ కాశ్మీరాంధ్ర దేశములందునన్

పొంగుచును వరహాల కొంకణ పుణ్యభూముల యందునన్

రంగుగా కర్ణాట రాట మరాట దేశములందునన్

శృంగినీ దేశముల వెలసిన శ్రీగిరి భ్రమరాంబికా || 3

అక్షయంబుగ కాశిలోపల అన్నపూర్ణ భవానిపై

సాక్షిగణపతి కన్న తల్లివి సద్గుణావతి శాంభవీ

మోక్షమొసగెడు కనకదుర్గవు మూలకారణ శక్తివి

శిక్షజేతువు ఘోరభవముల శ్రీగిరి భ్రమరాంబికా || 4

ఉగ్రలోచన వరవధూమణి కొప్పుగల్గిన భామినీ

విగ్రహంబుల కెల్ల ఘనమై వెలయు శోభనకారిణీ

అగ్రపీఠమునందు వెలసిన ఆగమార్థ విచారిణీ



TeluguRush.com

శీఘ్రమేకని వరములిత్తువు శ్రీగిరి భ్రమరాంబికా ||
5
నిగమగోచర నీలకుండలి నిర్మలాంగి నిరంజనీ

మిగుల చక్కని పుష్పకోమలి మీననేత్ర దయానిధీ

జగతిలోన ప్రసిద్ధికెక్కిన చంద్రముఖి సీమంతినీ

చిగురుటాకులవంటి పెదవుల శ్రీగిరి భ్రమరాంబికా

|| 6
సోమశేఖర పల్లవాధరి సుందరీమణీ ధీమణీ

కోమలాంగి కృపాపయోనిధి కుటిలకుంతల యోగినీ

నా మనంబున పాయకుండమ నగకులేశుని

నందినీ

సీమలోన ప్రసిద్ధికెక్కిన శ్రీగిరి భ్రమరాంబికా || 7

భూతనాథుని వామభాగము పొందుగా చేకొందువా

ఖ్యాతిగను శ్రీశైలమున విఖ్యాతిగా నెలకొంటివా

పాతకంబుల పారద్రోలుచు భక్తులను చేకొంటివా

శ్వేతగిరిపై నుండి వెలసిన శ్రీగిరి భ్రమరాంబికా || 8

ఎల్లవెలసిన నీదు భావము విష్ణులోకము నందున


TeluguRush.com

పల్లవించును నీ ప్రభావము బ్రహ్మలోకము

నందున

తెల్లముగ కైలాసమందున మూడులోకము

లందున

చెల్లునంమ త్రిలోకవాసిని శ్రీగిరి భ్రమరాంబికా || 9

తరుణి శ్రీగిరి మల్లికార్జున దైవరాయల భామినీ

కరుణతో మంమేలు యెప్పుడు కల్పవృక్షము

భంగినీ

వరుసతో నీ యష్టకంబును వ్రాసి చదివిన వారికి

సిరులనిచ్చెద వెల్ల కాలము శ్రీగిరి భ్రమరాంబికా ||

10



TeluguRush.com